ఎస్ఐబీలో ఏకఛత్రాధిపత్యం

(5వ పేజీ తరువాయి)

కెమెరాలను ఆపివేసి, ఏళ్ల తరబడి హార్డ్ డ్రైవ్స్‌లో ఉన్న డాటాను ధ్వంసం చేసి, వాటి స్థానంలో కొత్త హార్డ్ డ్రైవ్‌లను ఏర్పాటు చేసినట్లు పోలీసులు రిమాండ్ రిపోర్టులో వెల్లడించారు. పోలీసులు ప్రణీత్ కుమార్‌పై పలుసెక్షన్‌లతోపాటు ఐటీ యాక్ట్‌లు ప్రయోగించి కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. ఇటీవల జరిగిన బదిలీల్లో రాజన్న సిరిసిల్ల జిల్లా డీసీఆర్‌బీ వర్టికల్ విభాగానికి బదిలీ అయిన ప్రణీత్‌రావును జూబ్లీహిల్స్ ఏసీపీ వెంకటగిరి ఆధ్వర్యంలో పంజాగుట్ట ఇన్‌స్పెక్టర్ బి.శోభన్, ఎస్ఐ పి.ప్రదీప్ బృందం ఈనెల 12న రాత్రి 10:30కు అరెస్టు చేసి హైదరాబాద్‌కు తరలించినట్లు పోలీసులు పేర్కొన్నారు. ప్రణీత్‌రావు నుంచి పోలీసులు ఒక లాప్‌టాప్, మూడు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అప్పటికే సేకరించి పెట్టుకున్న సమాచారంతో ప్రశ్నించగా, ప్రణీత్‌రావు నేరాన్ని అంగీకరించాడు. అనంతరం ఆస్పత్రికి తరలించి కొవిడ్‌తోపాటు ఇతర వైద్య పరీక్షలు నిర్వహించి కోర్టులో హాజరుపరిచగా న్యాయమూర్తి 14 రోజులు రిమాండ్ విధించినట్లు తెలిపారు. ప్రణీత్‌రావు కేసు విచారణ అధికారిగా జూబ్లీహిల్స్ ఏసీపీ వెంకటగిరికి అప్పగించారు. కాగా.. ఆయన టీమ్‌లో ఇన్‌స్పెక్టర్లు శోభన్, వెంకటేశ్వర్‌రెడ్డి, కె.ఎం రాఘవేంద్ర, శ్రీనివాసులు ఉన్నట్లు వెల్లడించారు.

శంషాబాద్ పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలు

హైదరాబాద్ సిటీ, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): కన్హా శాంతివనం సందర్శనకు నేడు భారత ఉప రాష్ట్రపతి రానున్నారు. ఈ సందర్భంగా శంషాబాద్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని నందిగామ పరిసరాల్లో నేడు, రేపు ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్ తెలిపారు. శనివారం మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 6 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయి. హైదరాబాద్ నుంచి వచ్చే ట్రాఫిక్‌ను గొల్లపల్లి టోల్‌గేట్ వయా పెద్దగోల్కొండ మీదుగా ఇండియన్ బేకరీ(తొండుపల్లి), బుర్జుగడ్డ వద్ద యూటర్న్ తీసుకొని ముచ్చింతల్, మన్‌సాన్‌పల్లి ఎక్స్‌రోడ్డు, అమీర్‌పేట్, తిమ్మాపూర్, షాద్‌నగర్ మీదుగా మళ్లిస్తారు. అలాగే గచ్చిబౌలి నుంచి వచ్చే ట్రాఫిక్‌ను పెద్దగోల్కొండ టోల్‌గేట్, మన్‌సాన్‌పల్లి ఎక్స్‌రోడ్డు, అమీర్‌పేట్, తిమ్మాపూర్, షాద్‌నగర్ మీదుగా మళ్లిస్తారు. షాద్‌నగర్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో షాద్‌నగర్ నుంచి హైదరాబాద్‌కు వెళ్లే ట్రాఫిక్‌తోపాటు పెంజర్ల ఎక్స్‌రోడ్డు నుంచి వచ్చే ట్రాఫిక్‌ను అమీర్‌పేట్ మన్‌సాన్‌పల్లి ఎక్స్‌రోడ్డు నుంచి పెద్దగోల్కొండ టోల్‌గేట్, శంషాబాద్, హైదరాబాద్ వైపు మళ్లిస్తారు. ఆదివారం ఉదయం 8నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పైన తెలిపిన ప్రాంతాల్లోనే ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని జాయింట్ సీపీ పేర్కొన్నారు. వాహనదారులు ట్రాఫిక్ ఆంక్షలను దృష్టిలో ఉంచుకొని ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా గమ్యస్థానాలకు చేరుకోవాలని, ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని ఆయన సూచించారు.



మారథాన్‌లో పాల్గొన్న టీఎక్స్ హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది

డాక్టర్ల మారథాన్

- కిడ్నీ ఆరోగ్యంపై అవగాహన

ఉప్పల్, మార్చి 15(ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ కిడ్నీ దినోత్సవాన్ని బంజారాహిల్స్ టీఎక్స్ హాస్పిటల్‌లో ఘనంగా నిర్వహించారు. కిడ్నీ వ్యాధులపై అవగాహ న కల్పించేందుకు ఆస్పత్రి వైద్యులు మారథాన్ ఈవెంట్‌ను నిర్వహించారు. గురువారం బంజారాహిల్స్‌లోని టీఎక్స్ హాస్పిల్ నుంచి కేబీఆర్ పార్కు వరకు ఆసుపత్రి డాక్టర్లు, సిబ్బంది, స్థానికులతో కలిసి మారథాన్ చేపట్టారు. కేబీఆర్ పార్కు వద్ద వాకర్స్‌కు కిడ్నీ వ్యాధుల బారిన పడకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలన్న విషయాలను టీఎక్స్ హాస్పిటల్ వైద్యులు వివరించారు. అంతకు ముందురోజు ఆస్పత్రిలో కిడ్నీలపై జరిగిన అవగాహన సదస్సులో నటీ శ్రీయ పాల్గొని వైద్యులతో కలిసి తన అనుభవాలను పంచుకున్నారు. కార్యక్రమంలో టీఎక్స్ హాస్పిటల్ డైరెక్టర్లు కీర్తికర్‌రెడ్డి, డాక్టర్ దీపక్‌రాజు, రవీంద్రరెడ్డి, హాస్పిటల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ శ్రీకాంత్ ఓడ్నాల, వైద్యులు డాక్టర్ సుబ్రమణ్యం, డాక్టర్ శశిధర్, డాక్టర్ హరిప్రసాద్, కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్లు డాక్టర్ జయరాంరెడ్డి, డాక్టర్ హిదాయతుల్లా, డాక్టర్ భరత్‌రెడ్డి, డాక్టర్ యశ్వంత్ పాల్గొన్నారు.

ఆస్పత్రులపై డీసీఏ అధికారుల దాడి

- అక్రమంగా నిల్వ ఉంచిన రూ. 13 లక్షల మందులు స్వాధీనం



తనిఖీలు నిర్వహిస్తున్న డీసీఏ అధికారులు

హైదరాబాద్ సిటీ, మార్చి 15(ఆంధ్రజ్యోతి): అక్రమంగా ఔషధాలను నిల్వ చేసిన వరంగల్ జిల్లా భూపాల్‌పల్లి, నగరంలోని బండ్లగూడలోని ఆస్పత్రులపై డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు దాడి చేసి రూ. 13 లక్షల విలువైన మందులు స్వాధీనం చేసుకున్నారు. భూపాలపల్లి ప్రధాన రహదారిలో నిర్వహిస్తున్న బాలాజీ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిలో సోదాలు నిర్వహించి పెద్ద మొత్తంలో నిల్వ చేసిన ఫిజిసిషన్ శాంపిళ్లను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ. 11.83 లక్షలు ఉంటుందని భూపాలపల్లి డ్రగ్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు. బండ్లగూడ, ముత్తుజాబాగ్‌లోని షిఫా ఆస్పత్రిలో నిల్వ చేసిన రూ. 1.20 లక్షల మందులను సీజ్ చేశారు. ఆస్పత్రి యాజమాన్యాలు అనుమతి లేకుండా మందులు నిల్వ చేశారని, సీజ్ చేసి కేసులు నమోదు చేశామని హైదరాబాద్ డీసీఏ అసిస్టెంట్ డైరెక్టర్ టి.రాజమౌళి, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ బి.లక్ష్మి తెలిపారు.

ఆయిల్ గోదాంలో అగ్నిప్రమాదం

- పేలిన ఆయిల్ ట్యాంకర్లు.. ఎగిసిపడ్డ మంటలు

కార్వాన్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): ఆయిల్ గోదాంలో షార్ట్ సర్క్యూట్‌తో చేలరేగిన మంటలతో టోలిచౌకిలోని సాలార్‌జంగ్ కాలనీలో శుక్రవారం రాత్రి భారీ అగ్నిప్రమాదం జరిగింది. హుమాయూన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని సాలార్‌జంగ్‌కాలనీకి చెందిన రత్నారావు కొంతకాలంగా ఆర్టీఏ ఆఫీస్ ఎదురుగా ఆయిల్ గోదాం నిర్వహిస్తున్నాడు. శుక్రవారం రాత్రి 10గంటల ప్రాంతంలో ఆయిల్ గోదాంలో షార్ట్‌సర్క్యూట్‌తో పెద్ద ఎత్తున మంటలు చేలరేగాయి. మంటలకు ఆయిల్ ట్యాంకర్లు పేలడంతో పెద్ద శబ్దాలు రావడంతో స్థానికులు పరుగులు తీశారు. ఆయిల్ గోదాం సమీపంలో పెట్రోల్ బంక్ ఉండటంతో ప్రమాదం తీవ్రత పెరుగుతుందని స్థానికులు భయంతో పరుగులు తీశారు. గోదాం దగ్గర పిస్తా హౌస్, షా గౌస్ ఉండటం.. రంజాన్ కావడంతో స్థానికులు పెద్దసంఖ్యలో అక్కడకు రావడంవల్ల ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయి. ఐదు ఫైర్ ఇంజన్ల సాయంతో మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ప్రమాదానికి కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

ఆర్థిక మోసం కేసులో ఇద్దరి అరెస్ట్

హైదరాబాద్ సిటీ, మార్చి 15(ఆంధ్రజ్యోతి): భువన తేజ ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ చేసిన ఆర్థిక మోసం కేసులో మరో ఇద్దరు నిందితులను సీసీఎస్ పోలీసులు అరెస్ట్ చేశారు. శామీర్‌పేట పరిధిలో ప్రీ లాంచ్ ఆఫర్ పేరుతో భవన నిర్మాణాలు ప్రారంభిస్తున్నామని నమ్మబలికి కస్టమర్ల నుంచి డబ్బులు వసూలు చేశారు. ఆకర్షణీయమైన ప్రకటనలతో వందలాది మంది నుంచి డబ్బులు వసూలు చేసి మోసానికి పాల్పడ్డారు. ప్రాజెక్టుపై అతీగతి లేకపోవడంతో బాధితులు సీసీఎస్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీసీఎస్ పోలీసులు రంగంలోకి దిగి రూ.80 కోట్ల వరకు మోసాలకు పాల్పడినట్టు గుర్తించారు. ఇటీవల ఎండీని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన పోలీసులు తాజాగా శుక్రవారం అదే కేసులో మరో ఇద్దరు నిందితులను ఫణిభూషన్‌రావు, రాజ్‌కుమార్‌ను అరెస్ట్ చేశారు.

ఎన్‌సీసీ కెడెట్‌కు తలసాని ప్రశంస



తలసానిని కలసిన ఎన్‌సీసీ కెడెట్ పియుష్ పవార్ కుటుంబ సభ్యులు

పద్మారావునగర్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన రిపబ్లిక్‌డే పరేడ్‌లో పాల్గొన్న పియూష్ పవార్‌ను మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అభినందించారు. న్యూబోయగూడకు చెందిన పియూష్ పవార్ పద్మారావునగర్‌లోని సర్దార్ పటేల్ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఎన్‌సీసీ తరఫున కళాశాల నుంచి ఢిల్లీలో జరిగిన గణతంత్ర వేడుకల పరేడ్‌లో పాల్గొన్నాడు. భారత సైన్యంలో చేరాలన్న పియూష్ ఆకాంక్ష తప్పక నెరవేరుతుందని తలసాని అన్నారు.

ఉద్యోగాలు ఇవ్వండి

- సీఎం రేవంత్‌రెడ్డికి 'డీఎస్సీ 98' అభ్యర్థుల విజ్ఞప్తి



సమావేశంలో డీఎస్సీ 1998 క్వాలిఫైడ్ అభ్యర్థులు

పంజాగుట్ట, మార్చి 15(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిర్వహించిన డీఎస్సీ 1998లో ఉపాధ్యాయ నియామకాల్లో అర్హత సాధించిన క్వాలిఫైడ్ అభ్యర్థులను గత ప్రభుత్వం, కేసీఆర్ మోసం చేశారని డీఎస్సీ 1998 క్వాలిఫైడ్స్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆరోపించింది. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని ఓడించాలని యూనియన్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి పిలుపునిచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి స్పందించి తమకు ఉద్యోగాలు ఇప్పించి, తమ జీవితాల్లో వెలుగు నింపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి పిట్టల సంజీవ్, తుమ్మనపల్లి శ్రీనివాస్, ఇషాక్ అలీ, తదితరులు మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1997లో అప్పటి ప్రభుత్వం ఉపాధ్యాయ నియామకాల కోసం డీఎస్సీ ప్రకటించి, సుమారు 10వేల పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చిందన్నారు. ఉపాధ్యాయ నియామకాల్లో అధికారులు అనేక అవకతవకలకు పాల్పడి అర్హులైన అభ్యర్థులను నియామకం చేయకుండా అక్రమ మార్గాల ద్వారా కొంతమంది నాన్ లోకల్ అభ్యర్థులను ఉపాధ్యాయులుగా నియమించారని అన్నారు. దీనిపై 1998 నుంచి న్యాయపోరాటం చేస్తూ ట్రిబ్యూనల్, హైకోర్టు, సుప్రీంకోర్టులో విజయం సాధించినా కూడా గత ప్రభుత్వం, అధికారులు ఉద్యోగాలు ఇవ్వకుండా అడ్డుపడ్డారని ఆరోపించారు. డీఎస్సీ 1998 నోటిఫికేషన్‌లో ఇచ్చిన విధంగా కాకుండా అప్పటి టీడీపీ ప్రభుత్వం, అధికారులు తమ ఇష్టం వచ్చినట్టు మార్పులు చేస్తూ నియామకాలు చేశారన్నారు. మిగిలిన ఉపాధ్యాయ పోస్టులను కూడా అర్హులైన అభ్యర్థులు ఉన్నప్పటికీ క్యారీ ఫార్వర్డ్ చేయడం జరిగిందన్నారు. ఇది నోటిఫికేషన్‌కు విరుద్ధమని, మిగిలిన క్వాలిఫైడ్ అభ్యర్థులను ఎస్జీటీలుగా నియమించాలని వారు సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

గత ప్రభుత్వం పట్టించుకోలేదు..

గత ప్రభుత్వం తమ గోడు పట్టించుకోలేదని, ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని ఓడించి కాంగ్రెస్ పార్టీని గెలిపించామన్నారు. అప్పటి సీఎం కేసీఆర్ చాలా సందర్భాల్లో తమకు ఉద్యోగాలు కల్పిస్తానని చెప్పడమే కాకుండా ప్రగతి భవన్‌కు పిలిపించుకొని మాట్లాడారని, 10 రోజులు పక్కనే ప్రభుత్వ అతిథి గృహంలో ఉన్నామన్నారు. తమను కేసీఆర్ నమ్మించి మోసం చేశారని వాపోయారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డిని రెండు సార్లుకలిసి తమ సమస్యను వివరించగా సానుకూలంగా స్పందించారని, న్యాయం చేస్తానని హామీ ఇచ్చారన్నారు. పొరుగు రాష్ట్రంలో డీఎస్సీ 1998 క్వాలిఫైడ్ అభ్యర్థులకు జీవో 27 ద్వారా ఉద్యోగాలు ఇచ్చిందని, సీఎం రేవంత్ రెడ్డి స్పందించి తమకు ఉద్యోగాలు కల్పించి ఆదుకోవాలన్నారు. ఇప్పటికే పలువురు అభ్యర్థులు వయస్సు మీరిందని, కొంతమంది మనో వేదనతో మృతి చెందారని, ప్రస్తుతం వెయ్యి నుంచి పదిహేను వందల మంది అభ్యర్థులు ఉంటారన్నారు. తమను మోసం చేసిన బీఆర్ఎస్ పార్టీని, అప్పుడు విద్యాశాఖ మంత్రిగా ఉన్న కడియం శ్రీహరి కూతురు వరంగల్ పార్లమెంటు స్థానం నుంచి బరిలో ఉందని ఆమెను కూడా ఓడిస్తామని హెచ్చరించారు. తమకు న్యాయం చేసేఏ కాంగ్రెస్ పార్టీకి జీవితాంతం మద్దతుగా ఉంటామన్నారు. గత ప్రభుత్వం చేసిన పొరపాటును ప్రస్తుత ప్రభుత్వం చేయొద్దని, తమను ఆదుకోవాలని వారు వేడుకున్నారు. సమావేశంలో వివిధ ప్రాంతాలకు చెందిన డీఎస్సీ 1998 క్వాలిఫైడ్ అభ్యర్థులు పాల్గొన్నారు.

వ్యాయామంతో శారీరక దృఢత్వం: కిషన్‌రెడ్డి



దివ్యశక్తి అపార్ట్‌మెంట్‌లో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌లో వ్యాయమం చేస్తున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

అమీర్‌పేట, మార్చి 15(ఆంధ్రజ్యోతి): శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతతకు వ్యాయామం ఎంతో అవసరమని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం అమీర్‌పేటకు వచ్చిన కిషన్‌రెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి శాంతిబాగ్, దివ్యశక్తి, ఎస్ఆర్‌నగర్‌లోని లైబ్రరీ పార్క్‌లో ఓపెన్ జిమ్‌లను ప్రారంభించి ల్యాక్స్ మిషన్‌పై కొద్దిసేపు వ్యాయామం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అపార్ట్‌మెంట్ వాసులు, పార్క్‌లకు వచ్చే వాకర్స్‌కు అనువుగా ఉండాలనే లక్ష్యంతో ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేశామన్నారు. అనంతరం బాపూనగర్‌కు చేరుకున్న కిషన్‌రెడ్డి ఇక్కడ పవర్ బోరును ప్రారంభించారు. కార్యక్రమంలో శ్యామ్ సుందర్‌గౌడ్, గౌలికార్ ప్రశాంత్, నక్క శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

'ఖమ్మం కాంగ్రెస్ టికెట్ యాదగిరికి ఇవ్వాలి'

పంజాగుట్ట, మార్చి 15(ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీలో 30 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఉల్లెంగుల యాదగిరికి ఖమ్మం పార్లమెంట్ టికెట్ ఇవ్వాలని పలు బీసీ సంఘాల నాయకులు, మేధావులు డిమాండ్ చేశారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో బీసీ యునైటెడ్ ఫ్రంట్ చైర్మన్ పాలూరి రామకృష్ణయ్య, సామాజికవేత్త ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్, తెలంగాణ రాష్ట్ర అత్యంత వెనుకబడిన కులాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు నరహరి, రజక సంఘం అధ్యక్షుడు గోపి రజక, సదానందం, తదితరులు మాట్లాడారు. హన్మకొండ జిల్లా ఐనవోలు మండలం నందనం గ్రామవాసి బీసీ సామాజిక వర్గంలోని అత్యంత వెనుకబడిన రజక సామాజిక వర్గానికి చెందిన ఉల్లెంగుల యాదగిరి విద్యార్థి దశ నుంచే ఎన్నో ఉద్యమాల్లో పాల్గొన్న విద్యార్థి నాయకుడిగా, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించారన్నారు. ఖమ్మం, కరీంనగర్ పార్లమెంట్ స్థానాల్లో ఒక స్థానం కేటాయిస్తే యదగిరిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామన్నారు.

ఆయనకు టికెట్ ఇవ్వాలని ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖార్గే, రాహుల్ గాంధీ, టీపీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్ రెడ్డికు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

విజయలక్ష్మి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు



విజయలక్ష్మి ఆలయంలో పూజలు చేస్తున్న పీవీ రవి శేఖర్‌రెడ్డి

ఎర్రగడ్డ, మార్చి 15(ఆంధ్రజ్యోతి): ఎర్రగడ్డలోని విజయలక్ష్మి ఆలయం 30వ వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలు శుక్రవారం నుంచి 20వ తేదీ వరకు కొనసాగనున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు ఆలయంలో సమిష్టి విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం, విశ్వక్సేనారాధన, రక్షాబంధనం, మృత్సంగ్ గ్రహణం, ధ్వజాది వాస హవనాధులు, అంకురారోపణ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఈ ఉత్సవాలను త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్‌స్వామి మంగళ శాసనాలతో నిర్వహించనున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృప పొందాలని ఆయన సూచించారు. ఆల్ ఇండియా కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం నేషనల్ సెక్రెటరీ డాక్టర్ పీవీ రవిశేఖర్‌రెడ్డి ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ ప్రధాన కార్యదర్శి పి.జనార్దన్, కోశాధికారి ఎన్‌వీ రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు గట్టు రంగాచారి, మేనేజర్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

అదనపు అంతస్తుకు రూ.1.20 కోట్లు

- డిమాండ్ చేసిన విలేకరి, సెక్షన్ ఆఫీసర్
- పోలీసులను ఆశ్రయించిన నిర్మాణదారుడు.. ఇద్దరి అరెస్టు

బంజారాహిల్స్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): అదనపు అంతస్తు నిర్మించుకునేందుకు ఏకంగా రూ.1.20 కోట్లను ఓ విలేకరి, జీహెచ్ఎంసీ సెక్షన్ ఆఫీసర్ డిమాండ్ చేశారు. అంత డబ్బు ఇవ్వలేనని అదనపు అంతస్తు నిర్మాణాన్ని కూడా నిర్మాణదారుడు విరమించుకున్నాడు. అయితే, వేధింపులు ఆగలేదు. దీంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. జూబ్లీహిల్స్ రోడ్డు నంబరు.10లో ప్రసాద్ భవన నిర్మాణం చేపట్టాడు. ఆయనకు రెండు అంతస్తుల వరకు నిర్మాణానికి అనుమతి ఉంది. నిబంధనలు అతిక్రమించి మూడో అంతస్తు నిర్మాణం చేపట్టారు. సమాచారం అందుకున్న జీహెచ్ఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులు కూల్చివేశారు. ఇదిలా ఉండగా, నిర్మాణదారుడి వద్ద నుంచి డబ్బు లాగేందుకు జీహెచ్ఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారి విశాల్, విలేకరి ఆకుల కిరణ్‌గౌడ్ పథకం వేశారు. ఈ మేరకు విశాల్ కొద్ది రోజుల క్రితం నిర్మాణదారుడు ప్రసాద్ వద్దకు వెళ్లి భవనంపై ఫిర్యాదులు అందుతున్నాయని చెప్పాడు. ఫిర్యాదుదారుడైన కిరణ్‌గౌడ్‌తో మాట్లాడుకోవాలని సూచించాడు. ప్రసాద్ ఒప్పుకొని కిరణ్‌కు ఫోన్ చేశాడు. ఫిర్యాదు వెనక్కి తీసుకుంటానని చెప్పిన కిరణ్ అదనపు అంతస్తు నిర్మించుకోవాలంటే జీహెచ్ఎంసీ, మీడియాకు కలిసి రూ.1.20 కోట్లు ఇవ్వాలని అడిగాడు. దీనికి ప్రసాద్ ఆశ్చర్యపోయాడు. నిర్ణయం తీసుకునేందుకు కొంత సమయం అడిగాడు. అనంతరం అదనపు అంతస్తు నిర్మాణం ఆలోచనను విరమించుకున్నాడు. కిరణ్ వేధింపులు ఆగలేదు. ప్రతీ రోజు ఫోన్ చేసి డబ్బు ఎప్పుడు ఇస్తారు అంటూ వేధించడం మొదలుపెట్టాడు. దీంతో నిర్మాణదారుడు పశ్చిమ మండలం డీసీపీ దృష్టికి తీసు కెళ్లగా ఆయన సూచన మేరకు జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కిరణ్ డబ్బు అడిగినట్లు ఆడియో టేపులతోపాటు ఇతర ఆధారాలు అందజేశాడు. రంగంలోకి దిగిన పోలీసులు కిరణ్‌గౌడ్‌తో పాటు విశాల్‌ను అరెస్టు చేశారు.

సెక్షన్ 384, 506, 120బి ఐపీసీ కింద కేసులు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. కిరణ్ గౌడ్ గతంలో భవన నిర్మాణదారుల వద్ద డబ్బు డిమాండ్ చేసిన కేసులు అనేకం ఉన్నాయని తేలింది. ఓ నిర్మాణదారుడి వద్ద డబ్బు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. బంజారాహిల్స్‌తో పాటు మరో పోలీసుస్టేషన్‌లో కూడా కిరణ్‌గౌడ్ పై కేసులు ఉనట్లు పోలీసుల విచారణలో తేలింది.

రంజాన్ మాసంలో దానం చేయాలి



సహెర్ భోజనం వడ్డిస్తున్న బాబా ఫసియుద్దీన్

బోరబండ, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): రంజాన్ మాసంలో పేదలకు దాన, ధర్మాలు చేస్తే ఆ కుటుంబానికి మంచి జరుగుతుందని ఖురాన్ బోధిస్తుందని మాజీ డిప్యూటీ మేయర్, కార్పొరేటర్ బాబా ఫసియుద్ధీన్ అన్నారు. శుక్రవారం సైట్-1లో ఉదయం ఉపవాస దీక్ష ప్రారంభ బోజనంను (సహెర్) ముస్లింలకు ఆయన రోజూ అందిస్తున్నారు. ఇంటి వద్ద ఉండి ఉపవాసం ఉన్న ముస్లిం మహిళలకు ఇంటి వద్దకే భోజనం పంపిస్తున్నాని బాబా చెప్పారు.



గ్రాడ్యుయేషన్ డేలో పట్టాలు అందుకున్న చిన్నారులతో ఉపాధ్యాయులు

ఐ యామ్ గ్రాడ్యుయేట్ అంటూ..

- చిన్నారుల సందడి

యుసుఫ్‌గూడ, మార్చి 15(ఆంధ్రజ్యోతి): కృష్ణానగర్‌లోని సాయి సరస్వతి విద్యానికేతన్ పాఠశాలలో ప్రీ ప్రైమరీ విభాగానికి చెందిన యూకేజీ చిన్నారులకు గ్యాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపక చైర్మన్ శిరీష భవానీ శంకర్ పాల్గొని చిన్నారులకు పట్టాలు అందజేశారు. ఐ యామ్ గ్రాడ్యుయేట్ అంటూ చిన్నారులు వేదికపై సందడి చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషామీనాక్షి, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



4 దశాబ్దాల తర్వాత కలుసుకున్న ఫొటోగ్రఫీ డిప్లమో విద్యార్థులు

జేఎన్ఏఎఫ్ఏయూ పూర్వ విదార్థుల సమ్మేళనం

హైదరాబాద్ సిటీ, మార్చి 15(ఆంధ్రజ్యోతి): నగరంలోని జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైనార్ట్స్ యూనివర్సిటీలో చదువుకున్న 1981-83 బ్యాచ్ ఫొటోగ్రఫీ డిప్లొమా విద్యార్థులు.. 40 ఏళ్ల తర్వాత హైదరాబాద్ బోట్స్‌క్లబ్‌లో కలుసుకున్నారు. 4 దశాబాబ్దాల తర్వాత కలుసుకున్న వీరంతా తమ కాలేజీ జీవితాన్ని, అప్పటి మధుర స్మృతులను తలచుకున్నారు. ఈ ఆత్మీయ సమావేశంలో పూర్వ విద్యార్థులు జనార్దన్, కాశీనాథ్, నరసింహారెడ్డి, వరప్రసాద్, ఇలియాజ్, చాముండేశ్వరి, శ్రీమన్నారాయణ, సురేష్, శ్రీనివాస్, అమరేశ్వరరావు, పి.సుబ్రహ్మణ్యం, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

రూ. 7కోట్లు కొల్లగొట్టారు..

- రియల్ ఎస్టేట్ ముసుగులో ఘరానా ఆర్థిక మోసం
- ఆకర్షణీయ లాభాలంటూ నమ్మించారు..
- ఇద్దరి అరెస్ట్

హైదరాబాద్ సిటీ, మార్చి 15(ఆంధ్రజ్యోతి): రియల్ ఎస్టేట్ ముసుగులో ఘరానా ఆర్థిక మోసాలకు పాల్పడి రూ. 7కోట్లు కొల్లగొట్టిన కేటుగాళ్లను సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగం (ఈవోడబ్ల్యూ) అధికారులు అరెస్ట్ చేశారు. ఈవోడబ్ల్యూ డీసీపీ తెలిపిన వివరాల ప్రకారం.. మాదాపూర్‌కు చెందిన తమ్మినీడి వెంకటప్రసాద్ కొర్రపాటి వెంకటరత్నం, వెంకట చిరంజీవి, విఠల్‌రెడ్డి తదితరులు కలిసి జేజే ఇండియా ఇన్‌ఫ్రా ప్రై.లిమిటెడ్ పేరుతో రియల్ ఎస్టేట్ సంస్థను ప్రారంభించారు. దానికి తమ్మిడి వెంకటప్రసాద్ ఎండీగా, వెంకటరత్నం మార్కెటింగ్ ఏజెంటుగా ఉన్నారు. తమ సంస్థలో పెట్టుబడులు పెడితే తక్కువ సమయంలోనే అధిక లాభాలు వస్తాయంటూ నమ్మించారు. మహేశ్వరం, గచ్చిబౌలి, ఆమనగల్, శిల్పారామం తదితర ప్రాంతాల్లో వెంచర్స్, వ్యవసాయ భూములు ఉన్నాయని చూపించారు. సరిగ్గా మూడేళ్లలో ప్రాజెక్టులు పూర్తవుతాయని నమ్మించారు. ముందుగా పెట్టుబడి పెట్టినవారికి వ్యాపార, వాణిజ్య సముదాయాల్లో రూ. 10వేలకు ఎస్ఎఫ్‌టీ చొప్పున కేటాయిస్తామని, ఆ తర్వాత ప్రతి నెల ఒక్క ఎస్ఎఫ్‌టీకి రూ.100ల చొప్పున అద్దె చెల్లిస్తామని అలా 30నెలల్లోనే పెట్టుబడి డబ్బుకు అధిక మొత్తంలో లాభాలు వస్తాయని నమ్మించారు. ఆకర్షణీయమైన బ్రోచర్లు, పేపర్ ప్రకటనలు ఇచ్చి కస్టమర్స్‌ను ఆకర్షించారు. వారి మాటలు నమ్మి పెట్టుబడుల రూపంలో ఎనిమిది మంది బాధితులు రూ. 3.56కోట్లు డబ్బులు చెల్లించారు. డబ్బులు చేతికి అందిన తర్వాత నిందితులు లాభాలు ఇవ్వడం అటుంచి స్పందించడం మానేశారు. దాంతో బాధితులు సైబరాబాద్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. డీసీపీ కె.ప్రసాద్, ఏసీపీ ఎస్. రవీందర్ పర్యవేక్షణలో ఈవోడబ్ల్యూ పోలీసులు రంగంలోకి దిగి ప్రధాన నిందితులు తమ్మిడి వెంకటప్రసాద్, కొర్రపాటి వెంకటరత్నంలను అరెస్టు చేశారు. వారిని విచారించిన క్రమంలో సుమారు 15మంది నుంచి రూ. 7కోట్లు వసూలు చేసినట్లు తేలింది. జేజే ఇన్‌ఫ్రాతో పాటు.. తరిణి అవెన్యూ, ఎల్ఎల్‌పీ పేరుతో సంస్థలు ఏర్పాటు చేసి పెట్టుబడుల పేరుతో డబ్బులు వసూలు చేసినట్లు పోలీసులు గుర్తించారు.

కార్పొరేషన్ ఏర్పాటుపై స్పష్టత ఇవ్వాలి



వేం నరేందర్ రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న వెంకటేశం మోచి, తదితరులు

పంజాగుట్ట, మార్చి 15(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఎస్సీ ఉపకులాల కార్పొరేషన్ ఏర్పాటుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు బైరి వెంకటేశం మోచి డిమాండ్ చేశారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డిని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర కేబినెట్ సమావేశంలో మాల, మాల ఉపకులాలకు ఒక కార్పొరేషన్, మాదిగ, మాదిగ ఉపకులాలకు మరో కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ప్రకటించడంలో స్పష్టత లేదని బైరి వెంకటేశం మోచి అన్నారు.ఉమ్మడి ఎస్సీ కార్పొరేషన్ వల్ల మాల, మాదిగ కులాలే పూర్తిగా లబ్ధిపొందగా ఇతర వెనుకబడ్డ 57 కులాలు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఎస్సీ ఉపకులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అనేక పోరాటాలు చేసి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టించగా ఇప్పుడు మళ్లీ మాల, మాదిగల కిందే మిగతా 57 కులాలను ఉంచడంవల్ల మా కులాల పరిస్థితి పెన్నంపై నుంచి పొయ్యిలో పడ్డట్టవుతుందన్నారు. షెడ్యూల్డ్ కులాల జాబితాలో ఉన్న 59 కులాలు స్వతంత్ర ప్రతిపత్తి, ప్రత్యేక సంప్రదాయాలు కలిగి ఉన్నాయని, ఏ ఒక్క కులానికి మరో కులం ఉపకులం కాదని, కొంతమంది కుట్రల వల్ల వెనుకబడ్డ దళిత కులాలపై ఉపకులాలనే ముద్ర వేశారన్నారు. ఈ అంశాలపై వేం నరేందర్ రెడ్డికి వివరించగా సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే స్పష్టతనిస్తామని తెలిపినట్టు బైరి వెంకటేశం అన్నారు. రెండు రోజుల్లో ప్రభుత్వం స్పష్టత ఇవ్వని పక్షంలో ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు. వారి వెంట రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రగిరి సత్యనారాయణ, ఆర్.లక్ష్మీనర్సయ్య, ఎం.నాగయ్య స్వామి, నాయకులు బలరాం, శివ, తదితరులు ఉన్నారు.

25 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలి

- ఎంపీ ఆర్.కృష్ణయ్య

బర్కత్‌పుర, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): పీఆర్‌సీ నివేదిక ఆధారంగా 25 వేల ఉపాధ్యాయ పోస్టులను రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేయాలని రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. 11వేల పోస్టులకు మెగా డీఎస్సీ ఎలా అవుతుందని ఆయన ప్రశ్నించారు. శుక్రవారం కాచిగూడ అభినందన్ గ్రాండ్ హోటల్‌లో బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నీల వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆర్.కృష్ణయ్య మాట్లాడారు. ఉపాధ్యాయ సంఘాలు రాష్ట్రంలో 25వేల పోస్టులు ఖాళీగా ఉన్నాయని ప్రభుత్వానికి విన్నవించాయని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఎంత మంది పదవీ విరమణ పొందారు... ఎంతమంది పదోన్నతులు పొందారు.. ఎన్ని ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయో ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలన్నారు. ప్రభుత్వం 25 వేల పోస్టులతో మెగా డీఎస్సీ వేయాలని కోరారు.

నేడు 'ఆటిజం ఒడిస్సీ' జాతీయ సదస్సు

హైదరాబాద్ సిటీ, మార్చి, 15 (ఆంధ్రజ్యోతి): రెయిన్‌బో చిల్డ్రన్ హాస్పిటల్, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ ది ఎంపవర్‌మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ ఇంటలెక్చువల్ డిజేబిలిటీస్, మర్హమ్ రెసొనేటింగ్ రెసిలెన్స్ సంస్థల సంయుక్త భాగస్వామ్యంతో శనివారం నుంచి 'ఆటిజం ఒడిస్సీ' జాతీయ సదస్సు నిర్వహించనున్నారు. బంజారాహిల్స్‌లోని రాడిసన్ బ్లూ హోటల్‌లో జరగనున్న ఈ సదస్సులో దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి ప్రముఖ పీడియాట్రిషియన్స్, చైల్డ్ సైకియాట్రిస్టులు, పీడియాట్రిక్ న్యూరాలజిస్టులు, స్పెషల్ ఎడ్యుకేటర్స్, కార్పొరేట్ ప్రొఫెషనల్స్ వరకు ఆటిజం రంగంలో ప్రముఖులు సుమారు 250 మంది పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. ఆటిజం ఒడిస్సీ అనేది ఆటిజం డిజార్డర్స్ సంక్లిష్టతలను అర్థం చేసుకోవడానికి, వాటిని పరిష్కరించేందుకు వీలైన విధానాలపై చర్చించేందుకు ఈసదస్సు సమగ్ర వేదిక కానుందని పేర్కొన్నారు.

నేటి నుంచి గ్రామభారతి కిసాన్ ఎక్స్‌పో

ఖైరతాబాద్, మార్చి 15(ఆంధ్రజ్యోతి): ప్రకృతి వ్యవసాయం చేసే రైతులు నేరుగా తమ ఉత్పత్తులను విక్రయించుకునే అవకాశం కల్పిస్తూ జరగనున్న గ్రామభారతి కిసాన్ ఎక్స్‌పో శని, ఆదివారం నిర్వహించనున్నారు. హైటెక్స్‌లో జరగనున్న ఈ ప్రదర్శనను మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు శనివారం ప్రారంభించనున్నట్లు ఇన్‌చార్జి సామ ఎల్లారెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన ఖైరతాబాద్‌లో మాట్లాడుతూ ప్రదర్శనలో 100కు పైగా సేంద్రియ రైతుల ఉత్పత్తులతో కూడిన స్టాళ్లు, వ్యవసాయం చేసేందుకు అవసరమయ్యే సరికొత్త ఉత్పత్తులు, ఈ రంగంలో ప్రభుత్వాలు అందజేస్తున్న స్కీంల వివరాలతో కూడిన స్టాళ్లు ఉన్నాయన్నారు. ఇందులో భాగంగా ఉత్తమ రైతులను సత్కరించనున్నామని ఎల్లారెడ్డి తెలిపారు.

'ప్రభుత్వ భూమిని కాపాడండి'

గచ్చిబౌలి, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): మియాపూర్ సర్వేనెంబర్ 100 ప్రభుత్వ భూమి ఉందని, ఈ భూమిపై సుప్రీంకోర్టు స్టేటస్ కో ఆర్డర్ ఉన్నా ధరణిలో పట్టా పాస్ బుక్ ఇవ్వడంపై సమగ్ర దర్యాప్తు విచారణ జరిపించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి జనం కోసం అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి వినతి పత్రం అందజేశారు. మియాపూర్ సర్వేనెంబర్ 100, 101లో వందలాది ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, ఈ భూమిలో గతంలో కొందరు కబ్జా చేసి అన్ని న్యాయస్థానాల్లో ఓట మి చెంది చివరకు సుప్రీంకోర్టును ఆశ్రయించారన్నారు. దీనిపై ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరారు.


తలసానిని కలిసిన ఎన్‌సీసీ కెడెట్ పియుష్ పవార్ కుటుంబ సభ్యులు

ఎన్‌సీసీ కెడెట్‌కు తలసాని ప్రశంస

పద్మారావునగర్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన రిపబ్లిక్‌డే పరేడ్‌లో పాల్గొన్న పియూష్ పవార్‌ను మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అభినందించారు. న్యూబోయగూడకు చెందిన పియూష్ పవార్ పద్మారావునగర్‌లోని సర్దార్ పటేల్ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఎన్‌సీసీ తరఫున కళాశాల నుంచి ఢిల్లీలో జరిగిన గణతంత్ర వేడుకల పరేడ్‌లో పాల్గొన్నాడు. భారత సైన్యంలో చేరాలన్న పియూష్ ఆకాంక్ష తప్పక నెరవేరుతుందని తలసాని అన్నారు.

అదనపు తరగతి గది కోసం నిధులు మంజూరు

బోలక్‌పూర్‌లోని మేకలమండి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణం కోసం 65 లక్షల రూపాయల నిధులను మంజూరు చేసినందుకు ఉన్నత పాఠశాల సాధన సమితి కన్వీనర్లు ఈ.చంద్రశేఖర్, శేషగిరిరావు, నర్సింగరావు, రాజు, హెచ్‌ఎం మల్లికార్జునరెడ్డి మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసానిని శుక్రవారం మారెడ్‌పల్లిలోని ఆయన నివాసంలో కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లితండ్రులు భాస్కర్, రవి, శ్రీలత, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న నీలిమ

ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి

రాంగోపాల్‌పేట్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి కట్టుబడి ఉందని సనత్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఏఐసీసీ సభ్యురాలు కోట నీలిమ అన్నారు. శుక్రవారం సికింద్రాబాద్ ఉజ్జయినీ మహాకాళి దేవస్థానంలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ అధికారులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా నీలిమ మాట్లాడుతూ... ఆలయాన్ని పలు విధాలుగా అభివృద్ధి చేయడానికి, భక్తుల సౌకర్యార్థం అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను కోరారు. సమావేశంలో దేవాదాయ శాఖ సహాయ కమీషనర్, ఆలయ కార్యనిర్వహణాధికారి గుత్తా మనోహర్ రెడ్డి, ధర్మకర్తల మండలి ఛైర్మన్ సురిటి రామేశ్వర్, ఫౌండర్ ఫ్యామిలి మెంబర్ కామేశ్వర్, కాంగ్రెస్ పార్టీ సనత్‌నగర్ నియోజకవర్గ ఏ బ్లాక్ అధ్యక్షుడు త్రికాల మనోజ్ కుమార్, డివిజన్ అధ్యక్షుడు మల్లిఖార్జున్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు

మారేడుపల్లి, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): మారేడుపల్లి జోన్ పరిధిలో పదో తరగతి పరీక్షలు నిర్వహించడానికి 33 సెంటర్లు ఏర్పాటు చేసినట్లు మారేడుపల్లి డిప్యూటీ ఈఓ బాలు నాయక్ తెలిపారు. ఈ నెల 18 నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షలు వచ్చే నెల రెండో తేదీ వరకు జరగనున్నాయి. ఇందులో 11 ప్రభుత్వ పాఠశాలలు, మూడు ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలలు, 19 ప్రైవేట్ పాఠశాలలలో పరీక్షలు నిర్వహించనున్నారు. 2669 మంది బాలురు ఉండగా, 2793 మంది బాలికలు ఉన్నారు. మొత్తం 5462 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాసేందుకు వీలుగా ఏర్పాట్లను సిద్ధం చేశారు. ఉదయం 9 గంటల 30 నిమిషాల నుంచి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల వరకు పరీక్షలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు.


ప్రజాపాలన దరఖాస్తుల డేటా సవరణ కోసం బారులు తీరిన జనం

ప్రజాపాలన దరఖాస్తుల డేటా సవరణ కోసం బారులు తీరిన జనం

బోయినపల్లి, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): బోయినపల్లిలోని కంటోన్మెంట్ ప్లే గ్రౌండ్ కార్యాలయంలో ప్రజాపాలన సేవా కేంద్రం వద్ద ఆయా ప్రాంతాల ప్రజలు శుక్రవారం ప్రజాపాలన దరఖాస్తుల డేటా సవరణ కోసం బారులు తీరారు. తిరుమలగిరి మండల కేంద్రం ఆధ్వర్యంలో ప్రజాపాలన దరఖాస్తుల సవరణ సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. దీంతో లబ్ధిదారులు గతంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన దరఖాస్తు ఫారంతోపాటు రశీదు, కరెంట్ బిల్లు జిరాక్స్, ఆధార్‌కార్డు జిరాక్స్, రేషన్ కార్డు జిరాక్స్ వెంట తీసుకొని బోయినపల్లి ప్లే గ్రౌండ్ కార్యాలయం వద్దకు వచ్చారు. దీంతో ఈ ప్రాంతం లబ్ధిదారులతో నిండిపోయింది. ఈ క్రమంలో ఒక్కసారిగా రద్దీ పెరిగిపోవడంతో తోపులాట జరిగింది. స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సదానంద్, రాజులు ఇక్కడకు చేరుకొని వారిని అదుపుచేశారు. అనంతరం టోకెన్లు జారీచేసి వరుసక్రమంలో దరఖాస్తులను సవరింపజేశారు.


హుండీలోని డబ్బులను లెక్కపెడుతున్న సిబ్బంది

హుండీ లెక్కింపు

మారేడుపల్లి, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): మారేడుపల్లిలోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం ఆలయ ఛైర్మన్ సి.సంతోష్ యాదవ్, ఈవో అరుణ కుమారి, ధర్మకర్తలు, అర్చకులు, భక్తుల నడుమ హుండీల లెక్కింపు కార్యక్రమం జరిగింది. 70 రోజులకు సంబంధించిన హుండీలలో భక్తులు వేసిన విరాళాలు లెక్కించగా రెండు లక్షల 23 వేల ఒక వంద 97 రూపాయలు వచ్చినట్లు దేవాలయ ధర్మాదాయ శాఖ ఈవో, అధికారులు తెలిపారు.


పోటీల్లోని దృశ్యం

సెయింట్స్, హెచ్‌ఏఎల్ జట్ల గెలుపు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): శామ్యూల్ వసంత్ కుమార్ స్మారక బాస్కెట్ బాల్ టోర్నమెంట్‌లో సెయింట్స్, హెచ్‌ఏఎల్ జట్లు గెలుపొందాయి. శుక్రవారం వైఎంసీఏలో జరిగిన మ్యాచ్‌ల్లో తొలుత సెయింట్స్ జట్టు 61-53తో తెలంగాణ యూత్-ఎ టీమ్‌పై విజయం సాధించింది. మరో మ్యాచ్‌లో హెచ్‌ఏఎల్ టీమ్ 71-58తో విక్టరీ ప్లే గ్రౌండ్ (చాదర్‌ఘాట్) జట్టుపై నెగ్గింది.

వాకర్స్‌కు అనుగుణంగా ఓపెన్ జిమ్‌లు

అమీర్‌పేట, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): శారీరక ధృడత్వం, మానసిక ప్రశాంతతకు వ్యాయామం ఎంతో అవసరమని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం అమీర్‌పేటకు విచ్చేసిన కిషన్‌రెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి శాంతిబాగ్, దివ్యశక్తి, ఎస్‌ఆర్‌నగర్‌లోని లైబ్రరీ పార్క్‌లో ఓపెన్ జిమ్‌లను ప్రారంభించి ల్యాక్స్ మిషన్‌పై కొద్ది సేపు వ్యాయమం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అపార్ట్‌మెంట్ వాసులు, పార్క్‌లకు వచ్చే వాకర్స్‌కు అనువుగా ఉండాలనే లక్ష్యంతో ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేశామన్నారు. అనంతరం. బాపునగర్‌కు చేరుకున్న కిషన్‌రెడ్డి ఇక్కడ పవర్ బోరును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్యామ్ సుందర్ గౌడ్, గౌలికార్ ప్రశాంత్, నక్క శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


దివ్యశక్తి అపార్ట్‌మెంట్‌లో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌లో వ్యాయమం చేస్తున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

ఓపెన్ ఎయిర్ జిమ్ ప్రారంభం

రెజిమెంటల్‌బజార్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): శారీరకంగా ధృడంగా ఉన్నప్పుడే జీవితంలో ఏదైనా సాధించగలమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మోండా మార్కెట్ డివిజన్ ఆదయ్యనగర్, గాస్‌మండి ప్లే గ్రౌండ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ ఏయిర్ జిమ్‌ను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... స్థానికుల విజ్ఞప్తి మేరకు జిమ్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొంతం దీపిక, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తుకారాంగేట్ సాయినగర్‌లో ..

అడ్డగుట్ట, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): తుకారాంగేట్ సాయినగర్‌లో శుక్రవారం పవర్ బోర్‌ను కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, మాజీ మేయర్ బండ కార్తీకారెడ్డి, కన్నాభిరాం, ఎల్లంకి వీరేశంలతో పాటు పలువురు పాల్గొన్నారు.

అదనపు అంతస్తుకు రూ.1.20 కోట్లు

- డిమాండ్ చేసిన విలేకరి, సెక్షన్ ఆఫీసర్
- పోలీసులను ఆశ్రయించిన నిర్మాణదారుడు.. ఇద్దరి అరెస్టు

బంజారాహిల్స్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): అదనపు అంతస్తు నిర్మించుకునేందుకు ఏకంగా రూ.1.20 కోట్లను ఓ విలేకరి, జీహెచ్‌ఎంసీ సెక్షన్ ఆఫీసర్ డిమాండ్ చేశారు. అంత డబ్బు ఇవ్వలేనని అదనపు అంతస్తు నిర్మాణాన్ని కూడా నిర్మాణదారుడు విరమించుకున్నాడు. అయితే, వేధింపులు ఆగలేదు. దీంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. జూబ్లీహిల్స్ రోడ్డు నంబరు.10లో ప్రసాద్ భవన నిర్మాణం చేపట్టాడు. ఆయనకు రెండు అంతస్తుల వరకు నిర్మాణానికి అనుమతి ఉంది. నిబంధనలు అతిక్రమించి మూడో అంతస్తు నిర్మాణం చేపట్టారు. సమాచారం అందుకున్న జీహెచ్‌ఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులు కూల్చివేశారు. ఇదిలా ఉండగా, నిర్మాణదారుడి వద్ద నుంచి డబ్బు లాగేందుకు జీహెచ్‌ఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారి విశాల్, విలేకరి ఆకుల కిరణ్‌గౌడ్ పథకం వేశారు. ఈ మేరకు విశాల్ కొద్ది రోజుల క్రితం నిర్మాణదారుడు ప్రసాద్ వద్దకు వెళ్లి భవనంపై ఫిర్యాదులు అందుతున్నాయని చెప్పాడు. ఫిర్యాదుదారుడైన కిరణ్‌గౌడ్‌తో మాట్లాడుకోవాలని సూచించాడు. ప్రసాద్ ఒప్పుకొని కిరణ్‌కు ఫోన్ చేశాడు. ఫిర్యాదు వెనక్కి తీసుకుంటానని చెప్పిన కిరణ్ అదనపు అంతస్తు నిర్మించుకోవాలంటే జీహెచ్‌ఎంసీ, మీడియాకు కలిసి రూ.1.20 కోట్లు ఇవ్వాలని అడిగాడు. దీనికి ప్రసాద్ ఆశ్చర్యపోయాడు. నిర్ణయం తీసుకునేందుకు కొంత సమయం అడిగాడు. అనంతరం అదనపు అంతస్తు నిర్మాణం ఆలోచనను విరమించుకున్నాడు. కిరణ్ వేధింపులు ఆగలేదు. ప్రతీ రోజు ఫోన్ చేసి డబ్బు ఎప్పుడు ఇస్తారు అంటూ వేధించడం మొదలుపెట్టాడు. దీంతో నిర్మాణదారుడు పశ్చిమ మండలం డీసీపీ దృష్టికి తీసు కెళ్లగా ఆయన సూచన మేరకు జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కిరణ్ డబ్బు అడిగినట్లు ఆడియో టేపులతోపాటు ఇతర ఆధారాలు అందజేశాడు. రంగంలోకి దిగిన పోలీసులు కిరణ్‌గౌడ్‌తో పాటు విశాల్‌ను అరెస్టు చేశారు. సెక్షన్ 384, 506, 120బి ఐపీసీ కింద కేసులు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. కిరణ్‌గౌడ్ గతంలో భవన నిర్మాణదారుల వద్ద డబ్బు డిమాండ్ చేసిన కేసులు అనేకం ఉన్నాయని తేలింది. ఓ నిర్మాణదారుడి వద్ద డబ్బు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. బంజారాహిల్స్‌తో పాటు మరో పోలీసుస్టేషన్‌లో కూడా కిరణ్ గౌడ్‌పై కేసులు ఉనట్టు పోలీసుల విచారణలో తేలింది.

రూ. 7కోట్లు కొల్లగొట్టారు..


- రియల్ ఎస్టేట్ ముసుగులో ఘరానా ఆర్థిక మోసం
- ఆకర్షనీయ లాభాలంటూ నమ్మించారు.
- ఇద్దరి అరెస్ట్

హైదరాబాద్ సిటీ, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): రియల్ ఎస్టేట్ ముసుగులో ఘరానా ఆర్థిక మోసాలకు పాల్పడి రూ. 7కోట్లు కొల్లగొట్టిన కేటుగాళ్లను సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగం (ఈవోడబ్ల్యూ) అధికారులు అరెస్ట్ చేశారు. ఈవోడబ్ల్యూ డీసీపీ తెలిపిన వివరాల ప్రకారం.. మాదాపూర్‌కు చెందిన తమ్మినీడి వెంకటప్రసాద్ కొర్రపాటి వెంకటరత్నం, వెంకట చిరంజీవి, విఠల్‌రెడ్డి తదితరులు కలిసి జేజే ఇండియా ఇన్‌ఫ్రా ప్రై.లిమిటెడ్ పేరుతో రియల్ ఎస్టేట్ సంస్థను ప్రారంభించారు. దానికి తమ్మిడి వెంకటప్రసాద్ ఎండీగా, వెంకటరత్నం మార్కెటింగ్ ఏజెంటుగా ఉన్నారు. తమ సంస్థలో పెట్టుబడులు పెడితే తక్కువ సమయంలోనే అధిక లాభాలు వస్తాయంటూ నమ్మించారు. మహేశ్వరం, గచ్చిబౌలి, ఆమనగల్, శిల్పారామం తదితర ప్రాంతాల్లో వెంచర్స్ వ్యవసాయ భూములు ఉన్నాయని చూపించారు. సరిగ్గా మూడేళ్లలో ప్రాజెక్టులు పూర్తవుతాయని నమ్మించారు. ముందుగా పెట్టుబడి పెట్టినవారికి వ్యాపార, వాణిజ్య సముదాయాల్లో రూ. 10వేలకు ఎస్‌ఎఫ్‌టీ చొప్పున కేటాయిస్తామని, ఆ తర్వాత ప్రతి నెల ఒక్క ఎస్‌ఎఫ్‌టీకి రూ. 100ల చొప్పున అద్దె చెల్లిస్తామని అలా 30 నెలల్లోనే పెట్టుబడి డబ్బుకు అధిక మొత్తంలో లాభాలు వస్తాయని నమ్మించారు.ఆకర్షనీయమైన బ్రోచర్లు, పేపర్ ప్రకటనలు ఇచ్చి కస్టమర్స్‌ను ఆకర్షించారు. వారి మాటలు నమ్మి పెట్టుబడుల రూపంలో ఎనిమిది మంది బాధితులు రూ. 3.56కోట్లు డబ్బులు చెల్లించారు. డబ్బులు చేతికి అందిన తర్వాత నిందితులు లాభాలు ఇవ్వడం అటుంచి స్పందించడం మానేశారు. దాంతో బాధితులు సైబరాబాద్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. డీసీపీ కె. ప్రసాద్, ఏసీపీ ఎస్. రవీందర్ పర్యవేక్షణలో ఈవోడబ్ల్యూ పోలీసులు రంగంలోకి దిగి ప్రధాన నిందితులు తమ్మిడి వెంకట ప్రసాద్, కొర్రపాటి వెంకటరత్నంలను అరెస్టు చేశారు. వారిని విచారించిన క్రమంలో సుమారు 15 మంది నుంచి రూ. 7 కోట్లు వసూలు చేసినట్లు తేలింది. జేజే ఇన్‌ఫ్రాతో పాటు.. తరిణి అవెన్యూ, ఎల్ఎల్‌పీ పేరుతో సంస్థలు ఏర్పాటు చేసి పెట్టుబడుల పేరుతో డబ్బులు వసూలు చేసినట్లు పోలీసులు గుర్తించారు.

ఎస్ఐబీలో ఏకచ్ఛత్రాధిపత్యం

(5వ పేజీ తరువాయి)

కెమెరాలను ఆపివేసి, ఏళ్ల తరబడి హార్డ్ డ్రైవ్స్‌లో ఉన్న డాటాను ధ్వంసం చేసి, వాటి స్థానంలో కొత్త హార్డ్ డ్రైవ్‌లను ఏర్పాటు చేసినట్లు పోలీసులు రిమాండ్ రిపోర్టులో వెల్లడించారు. పోలీసులు ప్రణీత్ కుమార్‌పై పలుసెక్షన్‌లతోపాటు ఐటీ యాక్ట్‌లు ప్రయోగించి కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. ఇటీవల జరిగిన బదిలీల్లో రాజన్న సిరిసిల్ల జిల్లా డీసీఆర్‌బీ వర్టికల్ విభాగానికి బదిలీ అయిన ప్రణీత్‌రావును జూబ్లీహిల్స్ ఏసీపీ వెంకటగిరి ఆధ్వర్యంలో పంజాగుట్ట ఇన్‌స్పెక్టర్ బి. శోభన్, ఎస్ఐ పి.ప్రదీప్ బృందం ఈనెల 12న రాత్రి 10:30కు అరెస్టు చేసి హైదరాబాద్‌కు తరలించినట్లు పోలీసులు పేర్కొన్నారు. ప్రణీత్ రావు నుంచి పోలీసులు ఒక లాప్‌టాప్, మూడు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అప్పటికే సేకరించి పెట్టుకున్న సమాచారంతో ప్రశ్నించగా, ప్రణీత్‌రావు నేరాన్ని అంగీకరించాడు. అనంతరం ఆస్పత్రికి తరలించి కొవిడ్‌తోపాటు ఇతర వైద్య పరీక్షలు నిర్వహించి కోర్టులో హాజరుపరిచగా న్యాయమూర్తి 14 రోజులు రిమాండ్ విధించినట్లు తెలిపారు. ప్రణీత్‌రావు కేసు విచారణ అధికారిగా జూబ్లీహిల్స్ ఏసీపీ వెంకటగిరికి అప్పగించారు. కాగా.. ఆయన టీమ్‌లో ఇన్‌స్పెక్టర్లు శోభన్, వెంకటేశ్వర్‌రెడ్డి, కె.ఎం రాఘవేంద్ర, శ్రీనివాసులు ఉన్నట్లు వెల్లడించారు.


సమావేశంలో అభివాదం చేస్తున్న ఎంపీ ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ, నీల వెంకటేష్, తదితరులు

25 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలి

బర్కత్‌పుర, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): పీఆర్‌సీ నివేదిక ఆధారంగా 25 వేల ఉపాధ్యాయ పోస్టులను రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేయాలని రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు 11 వేల పోస్టులకు మెగా డీఎస్సీ ఎలా అవుతుందని ఆయన ప్రశ్నించారు. శుక్రవారం కాచిగూడ అభినందన్ గ్రాండ్ హోటల్‌లో బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నీల వెంకటేష్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాలు రాష్ట్రంలో 25 వేల పోస్టు లు ఖాళీగా ఉన్నాయని ప్రభుత్వానికి విన్నవించాయని గుర్తు చేశారు. ఉపాధ్యాయులు లేకుండా పాఠశాలలు ఏ విధంగా నడుపుతారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎంతమంది పదవీ విరమణ పొందారు... ఎంతమంది పదోన్నతులు పొందారు.. ఎన్ని ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయో ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం 25 వేల పోస్టులతో మెగా డీఎస్సీ వేయాలని, లేకుంటే నిరుద్యోగులతో ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, నాయకులు సుధాకర్, రామకృష్ణ, రాజ్‌కుమార్, నందగోపాల్, ప్రభుగౌడ్, కృష్ణయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ గోదాంలో అగ్నిప్రమాదం

కార్వాన్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): ఆయిల్ గోదాంలో షార్ట్ సర్క్యూట్‌తో చేలరేగిన మంటలతో టోలిచౌకిలోని సాలార్‌జంగ్ కాలనీలో శుక్రవారం రాత్రి భారీ అగ్నిప్రమాదం జరిగింది. హుమాయూన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని సాలార్‌జంగ్‌కాలనీకి చెందిన రత్నారావు కొంత కాలంగా ఆర్టీఏ ఆఫీస్ ఎదురుగా ఆయిల్ గోదాం నిర్వహిస్తున్నాడు. శుక్రవారం రాత్రి 10 గంటల ప్రాంతంలో ఆయిల్ గోదాంలో షార్ట్‌సర్క్యూట్‌తో పెద్ద ఎత్తున మంటలు చేలరేగాయి. మంటలకు ఆయిల్ ట్యాంకర్లు పేలడంతో పెద్ద శబ్దాలు రావడంతో స్థానికులు పరుగులు తీశారు. ఆయిల్ గోదాం సమీపంలో పెట్రోల్ బంక్ ఉండటంతో ప్రమాదం తీవ్రత పెరుగుతుందని స్థానికులు భయంతో పరుగులు తీశారు. గోదాం దగ్గర పిస్తాహౌస్, షా గౌస్ ఉండటం.. రంజాన్ కావడంతో స్థానికులు పెద్దసంఖ్యలో అక్కడకు రావడం వల్ల ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయి. ఐదు ఫైర్‌ఇంజన్ల సాయంతో మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ప్రమాదానికి కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

శంషాబాద్ పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలు

హైదరాబాద్ సిటీ, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): కన్హా శాంతివనం సందర్శనకు నేడు భారత ఉప రాష్ట్రపతి రానున్నారు. ఈ సందర్భంగా శంషాబాద్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని నందిగామ పరిసరాల్లో నేడు, రేపు ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్ తెలిపారు. శనివారం మధ్యాహ్నం ఒంటిగంట నుంచి సాయంత్రం 6 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయి. హైదరాబాద్ నుంచి వచ్చే ట్రాఫిక్‌ను గొల్లపల్లి టోల్‌గేట్ వయా పెద్దగోల్కొండ మీదుగా ఇండియన్ బేకరీ(తొండుపల్లి), బుర్జుగడ్డ వద్ద యూటర్న్ తీసుకొని ముచ్చింతల్, మన్‌సాన్‌పల్లి ఎక్స్‌రోడ్డు, అమీర్‌పేట్, తిమ్మాపూర్, షాద్‌నగర్ మీదుగా మళ్లిస్తారు. అలాగే, గచ్చిబౌలి నుంచి వచ్చే ట్రాఫిక్‌ను పెద్దగోల్కొండ టోల్‌గేట్, మన్‌సాన్‌పల్లి ఎక్స్‌రోడ్డు, అమీర్‌పేట్, తిమ్మాపూర్, షాద్‌నగర్ మీదుగా మళ్లిస్తారు. షాద్‌నగర్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో షాద్‌నగర్ నుంచి హైదరాబాద్‌కు వెళ్లే ట్రాఫిక్‌తోపాటు పెంజర్ల ఎక్స్‌రోడ్డు నుంచి వచ్చే ట్రాఫిక్‌ను అమీర్‌పేట్ మన్‌సాన్‌పల్లి ఎక్స్‌రోడ్డు నుంచి పెద్దగోల్కొండ టోల్‌గేట్, శంషాబాద్, హైదరాబాద్ వైపు మళ్లిస్తారు. ఆదివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పైన తెలిపిన ప్రాంతాల్లోనే ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని జాయింట్ సీపీ పేర్కొన్నారు. వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా గమ్యస్థానాలకు చేరుకోవాలని, ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని ఆయన సూచించారు.

కార్పొరేషన్ ఏర్పాటుపై స్పష్టత ఇవ్వాలి

పంజాగుట్ట, మార్చి 15(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఎస్సీ ఉపకులాల కార్పొరేషన్ ఏర్పాటుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు బైరి వెంకటేశం మోచి డిమాండ్ చేశారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డిని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర కేబినెట్ సమావేశంలో మాల, మాల ఉపకులాలకు ఒక కార్పొరేషన్, మాదిగ, మాదిగ ఉపకులాలకు మరో కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ప్రకటించడంలో స్పష్టత లేదని బైరి వెంకటేశం మోచి అన్నారు.ఉమ్మడి ఎస్సీ కార్పొరేషన్ వల్ల మాల, మాదిగ కులాలే పూర్తిగా లబ్ధిపొందగా ఇతర వెనుకబడ్డ 57 కులాలు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఎస్సీ ఉపకులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అనేక పోరాటాలు చేసి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టించగా ఇప్పుడు మళ్ళీ మాల, మాదిగల కిందే మిగతా 57 కులాలను ఉంచడంవల్ల మా కులాల పరిస్థితి పెన్నంపై నుంచి పొయ్యిలో పడ్డట్టవుతుందన్నారు. ఈ అంశాలపై వేం నరేందర్ రెడ్డికి వివరించగా సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే స్పష్టతనిస్తామని తెలిపినట్టు బైరి వెంకటేశం అన్నారు. రెండు రోజుల్లో ప్రభుత్వం స్పష్టత ఇవ్వని పక్షంలో ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు. వారి వెంట రాష్ట్ర ఉపాధ్యక్షులు సత్యనారాయణ, లక్ష్మీనర్సయ్య, నాగయ్య నాయకులు బలరాం, శివ, స్వామి, తదితరులు ఉన్నారు.


జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ శ్రీలతా శోభన్‌రెడ్డి శుక్రవారం తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు

- తార్నాక, ఆంధ్రజ్యోతి


ప్రజావాణి అధికారికి వినతి పత్రం ఇస్తున్న కల్పన

పాఠశాలలో అల్పాహారం పథకాన్ని కొనసాగించాలి

అడ్డగుట్ట, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సీఎం అల్పాహార పథకాన్ని నిరంతరంగా కొనసాగించాలని కోరతూ శుక్రవారం ప్రజావాణి కేంద్రంలో దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన వినతి పత్రం సమర్పించారు. అడ్డగుట్టలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ఎన్నికల ముందు అమలులోకి తెచ్చిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సీఎం అల్పాహారం పథకాన్ని తిరిగి కొనసాగించాని వినతి పత్రంలో పేర్కొన్నామన్నారు.



శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో మాట్లాడుతున్న శ్రీనివాస్‌రెడ్డి

వాతావరణ మార్పులపై పాత్రికేయులకు శిక్షణా తరగతులు

- మీడియా అకాడమి ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

బర్కత్‌పుర, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): వాతావరణ మార్పులపై రాష్ట్రవ్యాప్తంగా పాత్రికేయులకు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు మీడియా అకాడమి ఛైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. వచ్చే శిక్షణా తరగతుల్లో ఈ అంశాన్ని చేర్చనున్నట్లు తెలిపారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో టీయూడబ్ల్యూజే, వ్యూస్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో యూఎస్ఏ కన్సోలెంట్ జనరల్ సహకారంతో నిర్వహించిన జర్నలిస్టుల రెండు రోజుల శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో కె.శ్రీనివాస్ రెడ్డి ప్రసంగించారు. వాతావరణ మార్పులు, పర్యావరణం ఆవశ్యకతపై పాత్రికేయులకు సంపూర్ణ అవగాహన కల్పిస్తామన్నారు. యూఎస్ఏ కన్సోలెంట్ జనరల్ ప్రజా వ్యవహారాల అధికారి అలెగ్జాండర్ మెక్ లార్సన్ మాట్లాడుతూ వాతావరణ మార్పులు, ప్రకృతి వైపరీత్యాలపై ప్రజలను అప్రమత్తం చేసేందుకు పాత్రికేయులు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా వాతావరణ మార్పులపై కథనాలు రాసిన పాత్రికేయులకు ఉత్తమ పురస్కారాలను ప్రదానం చేశారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి కె.వీరాహత్‌అలీ, వ్యూస్ సంస్థ ఈడీ బీమారావు, సీనియర్ పాత్రికేయులు సుధాకర్‌రెడ్డి, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల చేయాలి

కవాడిగూడ, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): విదేశీ విద్యను అభ్యసిస్తున్న గిరిజన విద్యార్థులకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్ షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని విదేశీ విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఇందిరాపార్కు ధర్నా చౌక్‌లో విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న గిరిజన విద్యార్థుల తల్లిదండ్రులు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓవర్సీస్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ రూ. 20 లక్షల నుంచి 40 లక్షలకు పెంచాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధర్నాలో విదేశాల్లో విద్యనభ్యసిస్తున్న గిరిజన విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


గాయనీ గాయకులను సత్కరిస్తున్న నిర్వాహకులు

సినారె ప్రతీపాట ప్రత్యేకం

చిక్కడపల్లి, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): సినిమా పాటలు మూడు వేలకు పైగా రాసినా సీనారె ప్రతి పాటా సాహిత్యపరంగా ప్రత్యేకత కలిగి ఉంటుందని వంశీ సంస్థల అధినేత డా. వంశీ రామరాజు అన్నారు. సుశీల నారాయణరెడ్డి ట్రస్ట్, వంశీ కల్చరల్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి త్యాగరాయ గానసభలో ప్రముఖ కవి డా. సి. నారాయణరెడ్డి తొలి సినీ గీతం రచించి అరవై ఐదు సంవత్సరాలు అయిన సందర్భంగా గాయకులు మిత్రా, వైఎస్ రామకృష్ణ, శశికళ, గీతాంజలిలు నలభై పాటలను మధురంగా ఆలపించి పాటల పట్టాభిషేకం చేశారు. సీనారె రచించిన తొలి పాట నన్ను దోచుకుందువటేతో ఆరంభించి ఎవరికీ తలవంచకు, చిత్రం భళారే విచిత్రం వంటి పాటలను వారు గానం చేశారు. తిరుమల గ్రూప్ ఛైర్మన్ ఎస్.చంద్రశేఖర్ ఈ సందర్భంగా అయోధ్య నుంచి తెప్పించిన శాలువాలతో గాయనీగాయకులను సత్కరించారు. తెన్నేటి సుధ, సుంకరపల్లి శైలజ, సీనారె కుమార్తెలు గంగ, యమున, కావేరి, కృష్ణవేణి పాల్గొన్నారు.


వైశ్య వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా వైశ్య కౌండిన్య హౌజ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సంఘం సభ్యులు సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రి ఆవరణలో అన్నదానం నిర్వహించారు.

- అడ్డగుట్ట, ఆంధ్రజ్యోతి

బాలిక అదృశ్యం


మౌమిత్ సింగ్ (ఫైల్)

బోయినపల్లి, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): పాఠశాలకు అని చెప్పి వెళ్లిన ఓ బాలిక అదృశ్యమైన సంఘటన బోయినపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని బాపూజీనగర్‌లో జరిగింది. ఎస్ఐ నాగేంద్రబాబు తెలిపిన వివరాల ప్రకారం.. గౌతమ్ రాజ్ సింగ్ రోజువారీ కూలి చేసుకుంటూ భార్యా, ఇద్దరు పిల్లలతో బాపూజీనగర్‌లో నివాసం ఉంటున్నాడు. అయితే కుమార్తె మౌమిత్ సింగ్ (16) బాపూజీనగర్‌లోని శ్రీ సాయి గ్రామర్ స్కూల్‌లో 7వ తరగతి చదువుతోంది. ఈ క్రమంలో గురువారం పాఠశాలకు వెళ్లిన మౌమిత్ సింగ్ ఇంటికి తిరిగిరాలేదు. ఈ నేపథ్యంలో తెలిసిన వారిని, స్నేహితులను ఆరా తీసినా ఫలితం లేకపోవడంతో శుక్రవారం వరకు వేచిచూసిన కుటుంబ సభ్యులు బోయినపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో బాలిక మిస్సింగ్ కేసుగా నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ఆమె సెల్‌ఫోన్ ఆధారంగా దర్యాప్తు చేస్తున్న పోలీసులకు మౌమిత్ సింగ్ కోల్‌కత్తాలో ఉన్నట్టు, ఆమె ఓ వ్యక్తిని వివాహం చేసుకున్నట్లు బాలిక ఫోన్ ద్వారా పోలీసులకు వెల్లడించిందని సమాచారం.